19వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 20 అక్టోబరు 2025
పేజీలు 8



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## కృష్ణవేణి టాలెంట్ స్కూలులో దీపావళి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి ముందుగా లక్ష్మీదేవి విగ్రహానికి పూలమాల వేసి అలంకరించి, పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాస రెడ్డి దీపాల యొక్క ప్రాముఖ్యతను గురించి, దీపావళి ఐదు రోజులు ఏ విధంగా జరుపుకుంటారో విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. దీపావళి అంటే దీపాల పండుగ అని దీపావళి అనేది రామాయణం ప్రకారం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చినా రోజు అని మరియు పురాణాల ప్రకారం సత్యభామ నరకాసురుని సంహరించి విజయాన్ని పొందిన రోజు అని చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి ,శైలజ, రవికుమార్, రాధిక, పర్వీన్, శివకుమారి, రేఖ, మాధవి, మంజు, అంజలి, రషీద తదితర విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శిగా సత్యనారాయణ యాదవ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గానికి చెందిన నాయకులను రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో వివిధ హోదాలలో నియమించినట్లు పార్టీకేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శిగా మాజీ మండల కన్వీనర్ పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్‌ను నియమించినట్లు పార్టీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి అవకాశం కల్పించిన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## అన్నా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 1వ, 4వ బ్లాక్, కోనేటి బజారు వేణుగోపాల స్వామి గుడి వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, వైసీపీ నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జెంకె వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు షేక్ సలీమ్, ఏ వన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ షంషీర్ అలీబేగ్ కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరూ దీపకాంతుల వెలుగులతో అన్నివిధాలా అభివృద్ధి చెందాలని మండల ప్రజలకు నాయకులకు ప్రతిఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య అన్నారు. ప్రతిఇంటా సిరిసంపదలు లక్ష్మీదేవి ఐశ్వర్యాలు ఉండలన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం చేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానంవారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం ఇఓ శ్రీగిరి రాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ దంపతులు, ఎంపిటిసి ముదుమాల ఆర్.నారాయణరెడ్డి, యాళ్ల వెంకట నారాయణ కుటుంబసభ్యులు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికే ట్రంప్ సుంకాలు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలక రంగమైన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం మేర సుంకాలను విధించాడని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు విమర్శించారు. ట్రంక్ విధించిన సుం కాలకు నిరసనగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ ఉత్పత్తులను అమెరికాలో అమ్ముకోవడానికి 50శాతం సుంకాలను ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ విధించాడని మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ఆయన పూనుకున్నాడని ధ్వజమెత్తారు. ట్రంప్ విధిస్తున్న సుంకాల వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ట్రంప్ చిత్రపటాలకు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మాబు నిప్పంటించారు. కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్‌వీ నరసింహం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కరిచేటి హనుమంతరావు, ఆ సంఘం నాయకులు అన్ను వెంకట సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుశీల, ఏ.శేషారావు, గౌరవాధ్యక్షులు ఈ సుబ్బారావు సీఐటీయు మండల కన్వీనర్ షేక్ మస్తాన్ ఐద్వా నాయకులు ఎన్.మాలతి, ఎస్కే నాగూర్ బీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పి.శ్రీమన్నారాయణ, టీ.సుబ్బారావు, టీ.ప్రభుదాసు, ఎం.శ్రీనివాసరావు, ఎస్కే కమాల్ పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ వెలుగులు, ఆనందాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ సభ్యుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన మహోన్నత పర్వదినం దీపావళి అని, ఈ పండుగ మన జీవితాల్లోని అజ్ఞానం, అసూయ, దురాశ అనే చీకట్లను తొలగించి జ్ఞానం, ప్రేమ, సేవాభావం అనే వెలుగులు నింపాలన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో ఇటీవల జరిగిన జీఎస్టీ స్లాబ్ తగ్గింపులు సాధారణ ప్రజల భారం తగ్గించాయన్నారు. ఈ నిర్ణయం దేశ ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే కాకుండా, దీపావళి పండుగ ఆనందాన్ని ముందుగానే తీసుకొచ్చిం దన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా తీసుకున్న ఈ సంస్కరణలు మోదీ ప్రజాసంకల్పానికి నిదర్శనమని ప్రశంసించారు. అలాగే రాష్ట్రంలో కూటమి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో మరింత వెలుగులు విరజి మ్మాలని లక్ష్మీదేవిని ప్రార్థిస్తున్నా మని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ముందస్తు దీపావళి వేడుకలు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సోమవారం జరగనున్న దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని చుండూరు 2 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి ముందస్తు దీపావళి వేడుకలను ఆదివారం తల్లులు పిల్లలు మధ్యన నిర్వహించారు.ఈ వేడుకలను ఏర్పాటు చేసిన రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామ చేత రాక్షసుడైన నరకాసురుని చంపిన పురాణ గాధను దీపావళి పండుగ వేడుకల ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. మహిళలు అంటే అబలలు కాదు సబలలు ఆదిశక్తి స్వరూపాలను అని తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్నతమైన విద్య తో పాటు సాంస్కృతి సాంప్రదాయాలు పెద్దలపట్ల గౌరవం వినయ విధేయతలను అలవాటు చేయుట అంగన్వాడి కార్యకర్తల లక్ష్యమని దానిలో భాగంగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఐక్యమత్యంగా ఉత్తమ గుణాల అలవర్చుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా జీవించాలని కోరారు. సిడిపిఓ లక్ష్మీదేవి సూపర్వైజర్ శకుంతల వారి సూచన సలహాల తో అంగన్వాడి కేంద్రాల్లో అభివృద్ధికి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.



## గుండెపోటుతో రైతు మృతి

◆ స్థానిక నాయకుల ఆర్థిక సాయం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన రైతు కందుల నాగేష్ (57) శనివారం గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం యర్రగొండపాలెం ఉదయ్ రవీంద్ర హాస్పటల్‌కు తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు, బంధువులు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మట్టి ఖర్చులకు కొంత ఆర్థిక సాయం అందజేశారు. నాగేష్ కష్టపడి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. అంత్యక్రియలు ఆదివారం గ్రామ శ్మశానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పుల్లలచెరువు గ్రామంలో గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గత మూడు రోజులుగా గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోలేరమ్మ, గంగమ్మ, పోతరాజు దేవతలకు నీటితో అభిషేకాలు చేసి గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. శుక్రవారం వనభోజనాలు నిర్వహించి గ్రామస్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నుంచి మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి, గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. పూజల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని గ్రామ అభ్యున్నతి, వర్షాలు, పంటల పుష్కలత కోసం ప్రార్థించారు. గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు పూజలు పూర్తి చేసిన అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు: కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: దీప కాంతులతో శోభాయమానంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి అని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబు రావు అన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామని అన్నారు. ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కదిరి తెలిపారు.





# అండగా ఉండాలి.. శవరాజకీయాలు తగదు

**దారకానిపాడులో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి**

**మృతుని భార్యతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం, డిప్యూటీ సీఎం**

**హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణం**

**క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదు**

**శవరాజకీయాలకు సిద్ధంగా ఒక బ్యాచ్**

**రాజకీయంగా, కులంగా ఘటనను చేయకండి: మృతుడి భార్య సుజాత**

**ఆర్థికసాయం అందజేసిన జనసేన ఎమ్మెల్యే**

కందుకూరు, మేజర్‌న్యూస్: బాధిత కుటుంబానికి అండగా ఉండాలి.. దుర్మార్గానికి ఒడిగట్టిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది.. కుల రాజకీయాల కోసం ఎవరు ప్రయత్నించకూడదు.. ఒక మహిళగా, తల్లిగా బాధిత మహిళలకు అండగా ఉండేందుకు మీ అందరికీ నమస్కరించి చెప్తున్నా... శవరాజకీయాలు చేసేందుకు ఓ బ్యాచ్ రెడీగా ఉంది.. హత్యకు కారణం ఆర్థిక లావాదేవీలు.. క్రిమినల్స్ కులమతాలు ఉండవు అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు. ఆదివారం హత్యగావించబడిన లక్ష్మీ నాయుడు భార్య సుజాత, కుటుంబసభ్యులను మంత్రులు అనిత, నారాయణ, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. లక్ష్మీనాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో భాదిత కుటుంబాన్ని పరామర్శించి, అన్నివిధాలా ఆదుకునేందుకు వచ్చామని మంత్రులు పేర్కొన్నారు.

**హత్యకు ఆర్థిక లావాదేవీలు కారణం**

హెూం మంత్రి అనిత, మున్సిపల్ వ్యవహారాల మంత్రి నారాయణతో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిందితుడు హరిచంద్ర ప్రసాద్, అతని తండ్రిని కూడా అరెస్టు చేయడం జరిగింది. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు. ఒక ఆడబిడ్డ కన్నీళ్లు, ఆవేదనగా చూడాలి గానీ కులాలకు ఆపాదించి కుల రాజకీయాలకు ఉపయోగించుకోవద్దని, వీలైతే బాధిత మహిళకు భరోసాగా అండగా నిలబడండి అని మంత్రి అనిత కోరారు.

**శవ రాజకీయాలకు రెడీగా ఒక బ్యాచ్**

ఓ మహిళకు అన్యాయం జరిగింది, చిన్నపిల్లలకు తండ్రి లేకుండా పోయాడనే కనీస బాధ లేకుండా శవ రాజకీయాలు చేసేందుకు ఒక బ్యాచ్ రెడీగా ఉందని మంత్రి అనిత అన్నారు. క్రిమినల్స్ కులం మతం ఉండదు వాడు ఎప్పుడూ క్రిమినలే అని, మీకు రాజకీయం చేయదలిస్తే బాధిత మహిళకు సహాయం చేసి చేయండని అన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరు కులాల గురించి మాట్లాడి వెళ్లిపోయే పరిస్థితి రాకూడదన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని తల్లిదండ్రుల కడుపు కోతను గమనించి హత్యను రాజకీయం చేయవద్దని అందరికీ నమస్కరించి చెబుతున్నామన్నారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. భర్తను కోల్పోయి విషాదంలో ఉన్న సుజాత, వారి పిల్లలను ఆదుకునే విషయమై సమగ్ర నివేదిక తయారు చేసి సీఎంకు అందిస్తామన్నారు.

**తప్పుడు పోస్టులు పెట్టే వారిపై చర్యలు**

కులాలు పార్టీల మధ్య చిచ్చు రేపుతూ, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయంగా, కులంగా చేయకండి: మృతుడి భార్య సుజాత**

నాకు జరిగిన అన్యాయాన్ని అన్యాయంగానే చూడండి.. దీన్ని రాజకీయంగాను కులంగా చేయకండి. అలా చేయడం నాకు కూడా ఇబ్బందిగా ఉంది అని తిరుమల శెట్టి నాయుడు భార్య సుజాత పేర్కొన్నారు

**జనసేన ఎమ్మెల్యే ఆర్థిక సహాయం**

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు తాను వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి రూ. 2.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ నగదు మొత్తాన్ని లక్ష్మీనాయుడు భార్య సుజాతకు అందజేశారు.



## ఉమ్మడి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఉమ్మడి ప్రకాశం మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వేగేశన నరేంద్రవర్మ, ఎం.ఎం.కొండయ్య, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయకుమార్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గూగుల్ డేటా వంటి దిగ్గజ కంపెనీ పెట్టుబడితో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపాలని ఆకాక్షించారు. ఏపి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కోరారు.

# ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా జిఎస్టీ 2.0

**సూపర్ జిఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ముగింపు సభలో ఎమ్మెల్యే వేగేశన, కలెక్టర్**



బాపట్ల, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు చేపట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా అభివృద్ధి చెందాలని ప్రధాన మంత్రి వికసిత్ భారత్ దిశగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. జీఎస్టీ 4 స్లాబ్‌లు ఉన్న విధానాన్ని రెండు స్లాబులకు తీసుకు రావడం జరిగిందన్నారు. ప్రజలు వినియోగించే నిత్యవసర వస్తువులు, మందులు, మోటార్ వాహనాల భీమా అన్ని రంగాలకు కూడా జిఎస్టీ శాతాన్ని తగ్గించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపును ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈనెల 13 నుండి 19 వరకు టిటిడి కళ్యాణ మండపంలో జి.ఎం సోలార్ సిస్టం, కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్, ఎల్ఐసి బీమా, సత్య షాపింగ్ మాల్, అర్బన్ హెల్త్ సెంటర్, జై హనుమాన్ ఇంజనీరింగ్ వర్క్స్, అఖిల్ స్పోర్ట్స్, వెంకట దత్త క్లాత్ షోరూం, పిఎంకె ట్రేడర్స్, కేశవ్ కూల్ డ్రింక్స్, వరుణ్ మోటార్స్, సుదర్శన్ సూపర్ మార్కెట్ మొదలైన స్టాల్స్ ను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం లక్కీ డిప్‌లో జి.గ్లోరియా కుమారి మొదటి బహుమతి, కె.ఎస్.వి. మారుతిప్రసాద్ రెండో బహుమతి, ఐ.చరణ్ మూడో బహుమతి గెలుపొందారు. రూ.500పై కొనుగోలు చేసిన కొనుగోలు దారులకు పేర్లు లక్కీ డ్రాలో తీయడం జరిగింది. లక్కీ డీప్‌లో మొదటి బహుమతి వి.వీరాంజనేయులు, రెండో బహుమతి దిలీప్‌కుమార్, మూడవ బహుమతి కే.సుప్రియ గెలుపొందారు. అనంతరం బాపట్ల షాపింగ్ సందడిలో జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ దంపతులు కుప్పడం పట్టుచీరను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు మెమొంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలీ, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ ప్రాజెక్టుడైరెక్టర్ ఎస్.లవన్న, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు: మాజీ మంత్రి శిద్దా



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దీపావళి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. చీకటిని ప్రారద్రోలి వెలుగులు అందించే దీపావళి కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి లోగిలిలో దీపావళి వెలుగులు, కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్య దినపత్రికకు

## 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారానికి అక్షర సమరం చేస్తూ
ప్రజల పక్షాన నిలిచి అశేష పాఠకుల మన్ననలను పొందుతున్న
**నేటిదినపత్రిక సూర్య** వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు

## దీపావళి శుభాకాంక్షలు






## నేటిదినపత్రిక సూర్య

## పాఠక అభిమానులు - ప్రకాశం జిల్లా


సూర్య దినపత్రికకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా హితమే ధ్యేయంగా సమాజంలోని బుగ్మతలను
నిరంతరం ఎండగడుతూ
ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న
నేటిదినపత్రిక సూర్య
19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు
శుభాభినందనలు...
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
షేక్ నాయబ్ రసూల్ (బడే)
కోవిలంపాడు పంచాయితీ ప్రముఖులు, చంద్రపూర్, మహారాష్ట్ర


సూర్య దినపత్రికకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న
మంచి మనిషి, డైనమిక్ లీడర్, కనిగిరి శాసనసభ్యులు
డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి,
కనిగిరి మండల ప్రజలకు, దీపావళి శుభాకాంక్షలు.
వినూత్న కథనాలతో అశేష పాఠకాభిమానులకు తన సొంతం చేసుకొని
19వ వార్షికోత్సవంలోకి డుగిడుతున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు
శ్రీ జి. కేశవర్ధన్‌రెడ్డి గారు
కనిగిరి డివిజన్
శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
ఆకుల రవిశంకర్
తహసిల్దార్, కనిగిరి
రెవిన్యూ అధికారులు, సిబ్బంది



## పివీఆర్ ఆవరణలో దీపావళి బాణసంచా విక్రయశాలలు

### షాపులను సందర్శించిన డిఆర్వో ఓబులేసు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దీపావళి సందర్భంగా ఒంగోలు నగరంలోని పివిఆర్ బాలురపాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన బాణసంచా విక్రయ శాలలను జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు ఆదివారం సందర్శించారు. విక్రయాలు జరుగుతున్న తీరు, ధరలు, ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలు, అవాంఛనీయ ఘటనలను సమర్థంగా ఎదుర్కొనేందుకు విపత్తుల నిర్వహణశాఖ సన్నద్ధత, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. బాణసంచా కొనుగోలుదారులతోనూ డీఆర్వో మాట్లాడారు. ఈ వెలుగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంట మునిసిపల్ అధికారులు కూడా ఉన్నారు.

## ఉపాధ్యాయులకు పప్పెట్స్ విద్య బోధనపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు ఎంపిపిఎస్ సిఈలో ఎస్జీటీగా పనిచేస్తున్న వై. మంజుల గత నెలలో సెప్టెంబర్‌లో సిసిఆర్‌టి ఢిల్లీలో పప్పెట్రీ ట్రైనింగ్ పొంది డైరెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ పొందారు. నేర్చుకున్న విద్యను తన పాఠశాలలో పిల్లలకు బోధనలో ఉపయోగించడమే కాకుండా, ఆ విద్యను అందరికీ అందించాలని ఆదివారం నిడమానూరులో జరిగిన కాంప్లెక్స్ మీటింగ్లో ఎంఈఓ రవికుమార్, రమణయ్య, క్లస్టర్ హెచ్‌ఎం అనుమతితో క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు కూడా బోధనకు ఉపయోగపడే పప్పెట్స్ తయారు చేసే విద్యను అందించారు. అందరూ ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా పప్పెట్రీ తయారు చేసి ప్రదర్శించార. అధికారుల అనుమతిస్తే మిగిలిన క్లస్టర్‌లోని ఉపాధ్యాయులకు కూడా ఈ కళను అందిస్తానని మంజుల తెలిపారు.

## చిన్మయ మిషన్ ప్రబోధకులకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకుల అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులను అత్యుత్తమ సంస్కారవంతులుగా తీర్చిదిద్దడంతో పాటు వేదాలు పురాణాలు ఉపనిషత్తులు భారత భాగవత రామాయణాలు భగవద్గీత వంటి గ్రంథాల పట్ల సరైన అవగాహన కల్పించి వారిని సదాచారసంపన్నులుగా తీర్చి దిద్దడం తమ లక్ష్యమని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస్ చరణ్ రాజీవ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీగిరి గో క్షేత్ర భవనంలో ఏర్పాటైన బాలవిహార్ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అమెరికాలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా తరగతులను పరిశీలించాక ఒంగోలులోని శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కూడా విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తే బాగుంటుందనే ఆలోచన కలిగిందని తెలిపారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణ తరగతులలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.







# పామూరు రాజకీయాల రియల్ హీరో దారపనేని

- నాలుగు సార్లు ఏఎంసీ ఛైర్మన్ రాజకీయాల్లో అగ్రశ్రేణి సత్తా
- కార్యకర్తలకు నేనున్నా భరోసా తక్షణమే అండగా నిలిచే నాయకుడు
- చంద్రబాబు, కేంద్ర మంత్రులతో అత్యధిక సన్నిహిత సంబంధాలు
- పామూరు మండలంలో సేవా దృక్పథం
- గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడు
- తూర్పుకోడిగుడ్లపాడు నుంచి రాష్ట్ర రాజకీయాల్లో అగ్రశ్రేణి ప్రభంజనం
- ఏఎంసీ మాజీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు రాజకీయాల రియల్ హీరోగా దారపనేని చంద్రశేఖర్ ప్రజల గుండెల్లో సత్తాచాటిన అగ్రస్థాన నాయకుడిగా నిలిచాడు అని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. వరుసగా నాలుగు సార్లు ఏఎంసీ ఛైర్మన్‌గా ఉండి కార్యకర్తలకు ఎప్పుడూ నేనున్నా అంటూ భరోసా ఇచ్చి కష్ట సమయాల్లో తక్షణమే పరిష్కారం అందించడం ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాడు. మధ్యలో అనుకోకుండా అద్భుతంగా తన నాయకత్వం ప్రతిఫలించింది. ఆయన ప్రభావం టిడిపిలో స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గర అత్యధిక సంబంధాలను నెలకొల్పి కేంద్రమంత్రులతో సన్నిహిత సంబంధాలు కలిగి రాజకీయ వ్యవహారాల్లో ప్రతీ సమస్యను పరిష్కరించే విధంగా వ్యవహరిస్తాడు. టిడిపి నేతలు, రాజకీయ విశ్లేషకులు ప్రస్తుతం పామూరు మండలంలో ఆయన సేవలు అవసరమని అంగీకరిస్తున్నారు. తూర్పు కోడిగుడ్లపాడు గ్రామం నుండి ప్రారంభించి పామూరు మండలంలో సేవా దృక్పథంతో కార్య కర్తల గుండెల్లో స్థానం సంపాదించి రాష్ట్ర రాజకీ యాల్లో అగ్రశ్రేణి ప్రభంజననేతగా గుర్తింపు పొందాడు. ఆయన ప్రతిబంధకులకు షాక్ పార్టీ లోపలి ఆపోజిషన్‌లకు భయం కలిగించే స్థాయిలో నిజంగా అద్భుతంగా రాజకీయ సత్తాచాటాడు. మొత్తానికి పామూరు ప్రాంతం నుండి రాష్ట్ర రాజకీయాల్లో ఘనత సాధించిన దారపనేని చంద్ర శేఖర్ నిజంగా రాజకీయాల్లో సత్తా చాటిన రియల్ హీరో అని టిడిపి నేతలు, రాజకీయ విశ్లేషకులు అంగీకరిస్తున్నారు.

# కేఎల్ డిమ్డ్ యూనివర్సిటీతోనే బంగారు భవిష్యత్తుకు బాట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కే.ఎల్ డిమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు క్యాంపస్లలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని నవంబర్ 14 నుండి 18 వరకు నిర్వహిస్తున్నట్లు కే.ఎల్. డిమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డా జె. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఒంగోలు పేర్నమిట్ట శ్రీ ప్రతిభ కళాశాల ఆవరణలో భవిష్యత్తుకు బాట -కే.ఎల్ డిమ్డ్ యూనివర్సిటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేర మెరిట్



స్కాలర్ షిప్స్ అందజేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా కే.ఎల్. డిమ్డ్ విశ్వవిద్యాలయములో ప్రపంచ సాంకేతిక సవాళ్ళకు అనుగుణముగా సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా విద్యా ప్రణాళిక రూపొందింస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రతిభ విద్యా సంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు (రాము), సిఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ్, కే.ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ - ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ డా.జె.వి. షణ్ముక కుమార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక జోనల్ హెడ్. బి.శివరామకృష్ణ, కే.ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం, నెల్లూరు జిల్లాల మేనేజర్లు కె.రాంబాబు, పి.ఆంజనేయ వరప్రసాద్ రావు, ఆర్.శేఖర్ బాబు, ఎ.మస్తాన్‌వలి, షేక్ నయాబ్, జి. పార్థసారధి, కళ్యాణ్, జి.చంద్రశేఖర్, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు

### 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' ప్రచార ముగింపులో జేసి గోపాలకృష్ణ

### టపాసులు కాలుస్తూ దీపావళి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తగ్గిన జిఎస్టి ధరలు ప్రజల జీవితాలలో మరిన్ని దీపావళి వెలుగులు నింపుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' ప్రచార ముగింపు కార్యక్రమం ఆదివారం ప్రకాశం భవనంలో ఘనంగా జరిగింది. జీఎస్టీ శాఖ డిప్యూటీ కమిషనర్ సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్టి తగ్గటం వలన వివిధ రకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయి అన్నారు. దసరా శరన్నవరాత్రుల ప్రారంభం నుంచి దీపావళి వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ రూపాలలో ఇందుకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం తరఫున నిర్వహించినట్లు చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమాల ముగింపు సందర్భంగా ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్‌తో సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలందరికీ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్ 'మీకోసం' రద్దు

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజైనందున సోమవారం ఒంగోలు పిజిఆర్ఎస్ హాల్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## గృహప్రవేశ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం కు చెందిన గొట్టిముక్కల హరీష్ బాబు నూతన గృహ ప్రవేశం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు కుటుంబాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సూర్యలంకలో పర్యటించిన హైకోర్టు జడ్జి

బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి తుహిన్ కుమార్ ఆదివారం బాపట్ల మండలం సూర్యలంకకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా,తహసీల్దార్ షలీమా విచ్చేసిన జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



## వలీమాలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నంద్యాల రోడ్డులోని చీతీరాల కళ్యాణ మండపంలో నాయక్ వీధికి చెందిన సయ్యద్ అప్సర్ బాషా కుమారుడు చి.ఖాదర్ బాషా వలీమా కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదాల్లో గాయపడిన పలువురికి గొట్టిపాటి పరామర్శలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణానికి చెందిన పలువురు వివిధ ప్రమాదాలలో గాయపడి చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. 18వ వార్డులో టి.అంజయ్య ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా ఆయనను, తాడిబోయిన వెంకటేశ్వర్లు భార్య భారతి బైక్ ప్రమాదంలో గాయపడగా ఆమెను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన 19వ వార్డు పార్వతిని వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# శ్రీనివాసులకు ఘన సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కుమ్మర కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగాదర్శి నియోజకవర్గ శాలి వాహనులు బంధువులు మిత్రులు ఆధ్వర్యంలో ఫిజియన్ కన్వర్షన్ హాల్ నందు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి పాల్గొన్నారు. 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో పనిచేస్తూ శ్రీనివాసులుకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా దక్కడం ఆనందకరమని వారు కమ్యూనిటీకి రాష్ట్రం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందించాలని వారి కులానికి వారు వెన్నుదన్నుగా ఉండాలని వారు మరి ఎన్నో ఉన్నత పదవులుకి ఎదగాలని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు కూకట్ల నాగేశ్వరావు, తోగంటి శ్రీనివాసులు, అమర సింహం, అమర, నాగ సాయి వెంకటరామయ్య, శేషయ్య, కోటేశ్వరరావు, నియోజవర్గ స్థాయి శాలివాహన అన్నదాన సత్రాల అధ్యక్షులు ప్రకాశం జిల్లా శాలివాహన సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృతి ఫౌండేషన్ ఆర్థిక సాయం



దర్శి, మేజర్‌న్యూస్: కట్టుబడివారిపాలెం పంచాయతీ పరిధిలోని దేవవరం గ్రామంకి చెందిన గర్నెపూడి శారదకి పక్షవాతం కారణంగా హాస్పిటల్లో ఖర్చులు బాగా అయి ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్‌ను సహాయం అడగగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్విని సహకారంతో వారికి బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. ముండ్లమూరు మండలంలోని చింతలపూడి దాసరి కౌశిక్ కంటి సమస్యతో బాధపడు తున్నా డు అతని కుటుంబానికి కూడా నిత్యవసర సరు కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ అద్దంకి కో-ఆర్డినేటర్ నందూరి సైదు లు, ముండ్లమూరు కో-ఆర్డినేటర్ డేవిడ్ పాల్గొన్నారు.

## ప్రతి బూత్‌లో పథకాలను ప్రజలకు చేరవేయాలి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కెఎస్ఎస్ సభ్యులు దృష్టి సారించాలి అని టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 270 బూత్ పరిధిలో కుటుంబ సాధికారిక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాలన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ డబ్బులు అందకపోతే వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ప్రతి బూత్‌లో సభ్యులు ప్రజలకు నేరుగా సాయం అందించాలి అని సూచించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, యూనిట్ ఇంఛార్జీ షేక్ గౌస్ బాష, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, బూత్ కమిటీ ఇంఛార్జీలు సిద్దవటం తిరపతయ్య, బత్తుల నాగేశ్వరరావు, పట్టణ ఐ టిడిపి కార్యదర్శి కోన చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కదిరి వెంకటనరసయ్య వర్ధంతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముత్యాల వర్తకుల ఆరాధ్యదైవం ప్రముఖులు దివంగత కదిరి వెంకటనరసయ్య 33వ వర్ధంతి వేడుకలను హైదరా బాదులో ఆదివారం కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ నందు కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ఘాట్ వద్ద కుమారులు కె.వి.ప్రకాశరావు, కదిరి బాబురావు, కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కదిరి వెంకటనరసయ్య ముత్యాల వర్తకులకు అందించిన సహకారం సమాజాభివృద్ధికి ఆర్థికచేయూత విశేషకృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుంకర వెంకటాద్రి, కె.పి.నాయుడు, ఇరగని చలపతిరావు, కదిరి కృష్ణ తదితరులు ఉన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ





దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరింప జేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమనంగా భక్తులు అలంకరించారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారిని దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరింప చేస్తుంటాడు.



## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు సత్కారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కొత్తపల్లి జవహర్ ను ఆదివారం గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు ఘనంగా సత్కరించారు.ఆదివారం గుంటూరులో ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కొత్తపల్లి జవహర్ కు అభినందన సభ జరిగింది.దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ షాలెం రాజు జవహర్ ను పూలమాలలతో, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఎస్సీ సామాజిక వర్గాలకు సంస్థ న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గతంలో మంత్రిగా పనిచేసిన విద్యావంతుడైన కొత్తపల్లి జవహర్ దళిత వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా పనిచేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు జవహర్ ను ఘనంగా సత్కరించారు.

## నేడు పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 20వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినందున సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలు రావద్దని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా ఆయనకోరారు.



## ప్రజల సంక్షేమమే కూటమి లక్ష్యం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట లోని ఆయన నివాసం వద్ద నియోజకవర్గంలోని 30 మంది లబ్ధిదారులకు 30 లక్షల రూపాయల సీఎం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోందన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలిచేలా సీఎం చంద్రబాబు సంస్కరణలు తీసుకొస్తున్నారనీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులకు గొట్టిపాటి పరామర్శ

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం అద్దంకి పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని పలు వార్డులలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. 9వ వార్డుకు చెందిన వడిగినేని హనుమంతరావు భార్య పార్వతి ఇటీవల మృతి చెందింది. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వడిగినేని చింపిరయ్య భార్య ఆదిశేషమ్మ మృతిని దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. 12వ వార్డులో మాడిశెట్టి ఏడుకొండలు గుండెపోటుతో పరమపదించగా, వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 4వ వార్డులో గార్లపాటి హరనాథ బాబు మృతిచెందగా వారి కుటుంబానికి మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
అద్దంకి సాల్మన్ కేరీ మెస్లీ
షేక్ మహమ్మద్ రఫీ
సి.వి. రత్నం
కె.పి. ప్రశాంత రావు
ఎమ్. ఆంజనేయులు
లీలా శంకర్
ఇ. పవన్ కుమార్
1959 అక్టోబర్ 21న భారత్ - చైనా సరిహద్దులోని ఆక్సాయ్‌చిన్ ప్రాంతంలో శత్రుమూకల చేతిలో అమరులైన కేంద్ర రిజర్వ్ పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ, నాటి నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినం పాటిస్తున్నాం...
అక్టోబర్ - 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం - 2025
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ సోదరులకు మా సంస్మరణాత్మక నివాళి
అమర్ జవాన్
పోలీస్ అమరవీరులకు నివాళులతో...
HARISH
శ్రీ. హరీష్ కుమార్ గుప్తా, ఐ.పీ.ఎస్., డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , ఏ.పీ.
శ్రీ.సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ఐ.పీ.ఎస్., ఐ.జీ.పీ, గుంటూరు రేంజ్, ఏ.పీ.
శ్రీ.వి.హర్షవర్ధన్ రాజు, ఐ.పీ.ఎస్., సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ప్రకాశం జిల్లా.,
ప్రకాశం జిల్లా పోలీసు శాఖ


అక్టోబర్ 21
BAPATLA POLICE
HONOUR INTEGRITY SERVICE
పోలీసు అమరవీరుల సంస్మరణ దినం - 2025
AP POLICE
సత్యమేవ జయతే
సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా
సంఘ విద్రోహ శక్తుల చేతిలో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా పరిత్యజించిన
పోలీసు అమరవీరులకు మా జోహార్లు
జి.రామాంజనేయులు,DSP బాపట్ల
ఎం.డి.మొయిన్,DSP చీరాల
ఎ.శ్రీనివాసరావు,DSP రేపల్లె
సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది.
శ్రీ హరీష్ కుమార్ గుప్తా, I.P.S. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆంధ్రప్రదేశ్
శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, I.P.S. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గుంటూరు రేంజ్
శ్రీ బి.ఉమామహేశ్వర్, I.P.S. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాపట్ల జిల్లా
బాపట్ల జిల్లా పోలీస్ శాఖ - బాపట్ల

# దీపావళి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బందోబస్తు

సూర్య ప్రతినిధి బాపట్ల



దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంత వరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచించారు. సురక్షితంగా పండుగ జరుపుకునేందుకు ప్రజలు తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు తీసుకో వాలని చెప్పారు. చిన్నారుల తో తల్లితం డ్రుల పర్యవేక్షణ లోనే బాణాసంచా కాల్చాలని, బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించి ఉండాలని చెప్పారు. రోడ్డ వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగ కుండా టపాసులు కాల్చుకోవాలని, ముందస్తుగా బకెట్‌లలో నీరు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్త వహించాలని, అదేవిధంగా లైసెన్స్ ఉన్న దుకాణంలోనే బాణాసంచా కొనుగోలు చేయాలని చెప్పారు.గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన పాత్రలలో బాణాసంచా కాల్చడం చాలా ప్రమాదకరం. దయచేసి అలా కాల్చకూడదన్నారు. ఆస్పత్రుల వద్ద ఎట్టి పరిస్థితుల్లో బాణాసంచా కాల్చ రాదని సూచించారు.ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని, సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 62 మంది లబ్దిదారులకు 55 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మాట్లాడుతూ గడిచిన ఏడాదిన్నర కాలంలో ఇప్పటివరకు 510 మందికి ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను వైద్య ఖర్చుల నిమిత్తం చీరాల నియోజకవర్గంలోని లబ్దిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం చంద్రబాబు నాయుడు కు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనాథ మృతదేహానికి మానవతామూర్తుల చేయూత

కనిగిరి, మేజర్‌న్యూస్: కందుకూరు శివాలయంలో పూజారిగా ఉంటున్న గట్టుపల్లి రమణయ్య శనివారం కనిగిరి పట్టణంలోని జవహర్ లాల్ వీధిలోని హనుమాన్ దేవాలయానికి వచ్చారు. రాత్రి సమయంలో అకాల మర ణం చెందారు. మృతునికి అయన వాళ్ళు ఎవ్వరూ లేకపో వడంతో మానవత సంస్థ, సద్గురు సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం దహన సంస్కారాలకు తోడ్పాటునం దించారు. కనిగిరి మానవతా శాఖ రూ.7 వేలు, శ్రీ సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం రూ.3వే లు సమకూర్చి దహన సంస్కారాలు నిర్వహించి మానవ త్వం ఉన్న సమాజంలో ఎవ్వరూ అనాథ కాదని చాటి చెప్పారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన డిఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణంలో అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. ఆదివారం బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చ న్నారు. అలాగే ప్రమాదాలు జరుగుతున్నప్పుడు వాహనాలను గుర్తించడానికి వీలు లేకుండా ఉంటుందని ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల వాహనాలను గుర్తించడానికి సులువుగా ఉం టుందని డిఎస్పి అన్నారు. రోడ్డు ప్రమాదాలు నేరాల నియంత్రణ మరియు పట్టణంలో ఎప్పటికప్పుడు ప్రజలు కదలికలను గుర్తించడా నికి సులువుగా ఉంటుందని అలాగే ఆకతా యిలా ఆటలను ఆకతాయిలా కట్టడి చేయడా నికి సీసీ కెమెరాలు దోహదపడతాయని డిఎస్పి రామాంజనేయులు అన్నారు. ప్రత్యేకంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అభినందిం చారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పి రామా ంజనేయులు పట్టణ సిఐ రాంబాబు ను దుశా లువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోలీసు లు స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సిఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్,బాపట్ల రెడ్ క్రాస్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలను పరిశీలించిన కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మునిసిపల్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన దీపావళి టపాసుల అమ్మకాల ప్రాంగణాన్ని ఆదివారం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఫైర్ ఆఫీసర్ శ్రీరామ్ సిద్ధార్థ కలిసి పరిశీలించారు.మందు గుండు సామాగ్రి అమ్మకాల దృష్ట్యా దుకాణ యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి కొన్ని సూచనలు చేశారు. ఎటువంటి అత్యవసర సమయాల్లోనైన అన్ని ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం. ప్రజలు కూడాను బాణా సంచా కాల్చే సమయంలో అప్రమతంగా ఉండి ఈ దీపావళి పండుగను ఆనంద దాయాకంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## మానవత్వం చాటుకున్న అధికారులు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన రాజాల కోటిరెడ్డి (చిన్న) గత పది రోజులుగా అన్న క్యాంటీన్, తహసిల్దార్ కార్యాలయం మధ్యన గల వ్యవసాయ శాఖ గిడ్డంగి వద్ద రోడ్డుపై నిరసించి పడి ఉన్నాడు. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ జీవచ్ఛవంగా పడి ఉన్నాడు. గతంలో ఈయన మారుతి హోటల్ మరియు తదితర హోటల్లో సప్లయర్గా పనిచేశారు. వంట మాస్టర్ గా కూడా పనిచేయడం జరిగింది. అనారోగ్య పరిస్థితితో ప్రస్తుతం దిక్కులేని వ్యక్తిగా పడి ఉన్నాడు. అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నాడు. తహసిల్దార్ కార్యాలయం, అన్నా క్యాంటీన్‌కి చెందినవారు చూడలేక మంచి నీళ్లు, ఆహారం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి, ఇంచార్జి తహశీల్దార్ వాసు, స్నేహహస్తం సుధీర్ బాబు స్పందించి చికిత్స నిమిత్తం వైద్యశాలకు తీసుకెళ్లారు.

## చదువుతూ రాయడంపై శిక్షణ





కర్లపాలెం, మేజర్‌న్యూస్: పలుకుతూ రాయడం వల్ల చదవడం ,రాయడం వస్తుందని ఆంధ్రప్రదేశ్ కాలిగ్రఫీ టీమ్ ఉపాధ్యాయులు వి.రామ్మోహన్ రావు పేర్కొన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు చదువుతూ రాయడంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చదువుతూ రాసిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటి వరకు 6 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామ న్నారు. ఉపాధ్యాయుల ద్వారా 75 వేల మంది విద్యార్థులు చదువుతూ రాయడం చేశారన్నారు. అక్షరాల నిర్మాణ క్రమంను పలుకుతూ రాయడం చేయడం వల్ల విద్యార్థుల మనస్సులో గుర్తుండిపోతుందన్నారు. భవిత పుస్తకం లో క్యూఆర్ కోడ్ ఉండడం వల్ల చదువుతూ రాయడం నేర్చుకోవచ్చని రామ్మో హన్‌రావు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు వేణు మాధవ్ జి. సత్యనారాయణ, వెంకటరెడ్డి, శారదా, విజయ లక్ష్మి, స్నేహలత, శ్రీనివాసరావు, ఎం.వెంకటే శ్వరరెడ్డి, రాఘవేం ద్రరావు,బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరాటం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేదలకు అండగా నిలబడి ప్రజాసమస్యల పరిష్కారానికి సిపియం నిరంతర పోరాటం చేస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పలపాడు ఎస్టీకాలనీలో సిపిఎం సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ముందుగా సిపిఎం నాయకులు జెండా ఆవిష్కరించారు. అనంతరం పలు వురు మాట్లాడుతూ పేదలు నివాస ప్రాంతాల్లో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా జీవనోపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజాసమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు వెంటనే పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపియం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హనీఫ్,జిల్లాకమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, సిపియం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, రత్నారెడ్డి, నర్సింహులు, రత్నం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు వైద్యసేవపై రైతుల హర్షం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశు సంవర్ధకశాఖలో 1962 నెంబరుకు డయల్ చేసి మేక ప్రసవం చేయలేక ఇబ్బంది పడుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన చందలూరి కాశయ్య అనే రైతు ఫోన్ చేసి సమస్యను తెలిపిన వెంటనే పశు వైద్యసిబ్బంది సం చార వాహనంలో వచ్చి మేకకు శస్త్ర చికిత్స చేసి సురక్షిత ంగా మేకపిల్లను బయటకు తీసి మేక ప్రాణాలు కాపాడటం పట్ల పశురైతులు గ్రామస్తులు పశువైద్య సిబ్బంది కృషికి హర్షం వ్యక్తం చేశారు. 1962సేవల గురించి వివరించి అత్యవసర సమయంలో సమాచారం ఇస్తే వెంటనే అందు బాటులో ఉండి సేవలు అందిస్తామని పశువైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పి.జయవెంకట సాయి, ఆగ్రోస్ బి.శివనారాయణ, నరేంద్ర పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేగేశ

బాపట్ల, మేజర్‌న్యూస్: సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తిని స్తూ వెలుగులను పంచే దీపావళి పండగను ప్రజలంతా సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.





## బాణాసంచా దుకాణాలు తనిఖీలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలో దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా విక్రయ దుకాణాలను ఎర్రగొండపాలెం సిఐ కె.అజయ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. దుకాణదారులకు తగు సూచనలు సలహాలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ టపాసులు అమ్మే వ్యాపారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జనసంచారం లేని ప్రదేశాల్లోనే టపాసులు విక్రయం నిర్వహించాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణమూర్తి, పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్ రైటర్ మోహన్, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్:ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 20వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి రానున్న వారు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# దేవరపు హనుమంతరావు స్ఫూర్తి అమరం

– హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి నేతలు –



పామూరు, మేజర్‌న్యూస్: పేదల పక్షాన నిలిచిన సేవా సింహం ప్రముఖ పారిశ్రామికవేత్త దేవరపు హనుమంతరావు స్ఫూర్తి అమరమైంది అని ప్రముఖులు కొనియాడారు. దేవరపు హనుమంత రావు ప్రథమ వర్ధంతి ఆదివారం మండలంలోని నుచ్చుపొద గ్రామంలోని హనుమంతరావు నివాసంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, టిడిపి నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు మాట్లాడుతూ దేవరపు హనుమంత రావు కేవలం వ్యాపారవేత్త కాదు ఆయన పేదల పక్షాన నిలిచే జీవితం, సేవా మార్గం ఈ తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు. హనుమంతరావు సేవా స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని ప్రముఖులు స్పష్టంచేశారు. దేవరపు రవిబాబు, డాక్టర్ దేవరపు చంద్ర, తిరివీధి జనార్ధన్, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, గల్లా చెన్నయ్య, దేవరపు మాల్యాద్రిచౌదరి, మన్నం రమణయ్య తదితరులు పాల్గొని దేవరపు హనుమంత రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### ముత్యాల భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దుష్ట శక్తులను అంతంచేసి చెడు మీద మంచిని విజయంగా ప్రతిఇంటిలో చీకట్లు తొలగి దీపకాంతులతో మండల ప్రజలు దీపావళి పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు అయ్యలూరివారిపల్లె పంచాయతీ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల భారతి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలు కలిగి ప్రతిఒక్కరిలో ఆనంద వెలుగులు నింపాలని లక్ష్మీదేవి కటాక్షం పొంది సకల సౌభాగ్యాలు కలిగి విజయాలను సాధించాలని కోరుకుంటూ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ముత్యాల భారతి నారాయణరెడ్డి తెలిపారు.

## గోవులకు పశుగ్రాసం బహుకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిసర ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదివారం సుమారు 200 గోవులు, దూడలకు ట్రాక్టర్ వరిగడ్డి అందచేశారు. 200 గడ్డి మోపులు ఆవులు తిప్పే వారికి అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ కెకె రవి ఆవులకు వాటిని నమ్ముకుని జీవించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కెకె రవి, పూర్వాధ్యక్షులు ఆలపాటి విష్ణు వర్ధన రావు, కార్యదర్శి లయన్ అద్దంకి శ్రీనివాసరావు, కోశాధికారి లయన్ ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.

## నారకొండ దేవస్థానంలో టిడిపినేత మన్నేపల్లి శ్రీనివాసులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి సమీపంలోని నారకొండపై వెలసిన మహిమాన్వితమైన నారకొండ నారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగమునీంద్రస్వామి పుట్ట వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా నారకొండ దేవస్థానం అభివృద్ధి గురించి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి రహదారి సౌకర్యం కల్పించడానికి కృషిచేస్తామని అదేవిధంగా దేవస్థానం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు, వల్లపుశెట్టి వెంకటనారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మోపాడు పాఠశాల ఆవరణకు హరిత విహారం

### మోరబోయిన నరసింహారావు నేతృత్వంలో గార్డెన్ ఏర్పాటు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు పాఠశాల ఆవరణకు హరిత విహారం ఏర్పాటు చేయడం, పచ్చిమొక్కలు నాటడం కార్యక్రమాన్ని మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. మోపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల జర్నలిస్టుల యూనియన్ ఎన్నికలు ఆదివారం స్థానిక కమ్యూనిటీ భవనంలో నిర్వహించబడ్డాయి. మండలంలోని పత్రికా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ఏకగ్రీవంగా కొత్త నిర్వాహక మండలిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాశులనాటి పురుషోత్తంని యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా, ఆరేవుల యేసోబుని అధ్యక్షుడిగా, లెక్కల అనీల్‌కుమార్‌ని ప్రధానకార్యదర్శిగా, కుడుముల సుందరరావుని ట్రెజరర్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభను ఉద్దేశించి కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఆరేవుల యేసోబు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సురక్షిత వాతావరణం కోసం యూనియన్ మరింత చురుకుగా పనిచేస్తుంది. సామాజిక సమస్యలను వెలుగులోకి తేవడంలో మీడియా పాత్ర అత్యంత ప్రధానమైందని, ప్రతి సభ్యుడు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. ప్రధాన కార్యదర్శి లెక్కల అనీల్‌కుమార్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరించి, యువజర్నలిస్టులకు మార్గదర్శక శిక్షణా శిబిరాలు నిర్వహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు. గౌరవ అధ్యక్షుడు కాశులనాటి పురుషోత్తం మాట్లాడుతూ పుల్లల చెరువు జర్నలిస్టుల యూనియన్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రాంతీయ వార్తా విలువను పెంచే విధంగా విశేష సేవలందిస్తోంది. కొత్త బృందం కూడా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివరగా ఎన్నికైన సభ్యులకు పూలమాలలువేసి సత్కరించారు.

## బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

### మీడియాతో దళిత నేత నీలం నాగేంద్రరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, మోడీ బీసీ ప్రధాని అని చెప్పుకుంటున్న బిజెపి బీసీ రిజర్వేషన్ల విషయంలో రెండు నాలుకల ధోరణిని దేశం గమనిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించిన నేపథ్యంలో, బిజెపి ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య బీసీ రిజర్వేషన్లు ఉండాలని పట్టుపడుతుంటే, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్. రామచంద్ర రావు బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లోకి తీసుకురాలేమని నిస్సిగ్గుగా ప్రకటించారన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపులో బీజేపీ ద్వంద నీతిని ప్రజలు గుర్తించాలన్నారు. బీసీలను మోసం చేస్తున్న భారతీయ జనతా పార్టీ బీసీ కులాలకు క్షమాపణ చెప్పాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. బిజెపి వ్యతిరేక పార్టీలు శీతాకాల సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును తీసుకురావాలని, బిజెపి అగ్రకుల, మనువాద భావజాలాన్ని దేశానికి చూపాలని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ ఆపాలి

### నిరుపేదలకు ఉచిత వైద్య విద్య అందించాలి

### గంగసాని హుస్సేన్ రెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించాలన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టి ఐదింటిని పూర్తిచేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం 12 మెడికల్ కళాశాలను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, చాంద్ బాషా, పిరికిటి వెంకట నారాయణ, మిరియం రామారావు, నాగి రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా కోటి సంతకాల సేకరణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో మండలంలోని భీమవరం గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సమీకరణ, రచ్చబండ, మండల, గ్రామ పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల కమిటీలను ఆదివారం ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, స్థానిక సర్పంచ్ మేడిద రాజమ్మ, రాష్ట్ర వైఎస్ఆర్పి సంయుక్త కార్యదర్శి వెలిచెర్ల ధనకోటి, జిల్లా యువజన విభాగం జిల్లా కార్యదర్శి కోటు కోటయ్య, మండల సీనియర్ నాయకుడు చెజర్ల వెంకటరామిరెడ్డి, కందుకూరు ఐటీ వింగ్ అధ్యక్షుడు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, యస్.సుధాకర్ మండల వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి మండల మైనారిటీ సెల్, పట్టణ కమిటీల నియామకం



## అభినందనలు తెలిపిన బొబ్బూరి రమేష్, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల టిడిపి మైనారిటీ సెల్ అదేవిధంగా సిఎస్‌పురం పట్టణ టిడిపి కమిటీలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల టిడిపి మైనారిటీసెల్ అధ్యక్షుడుగా కె.మహబూబ్ బాషా, ఉపాధ్యక్షుడు షేక్ బాషా, ప్రధానకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ మన్సూర్, షేక్ ఖలీల్, షేక్ ఖలీమ్ కార్యదర్శులుగా షేక్ రఫీ, షేక్ మాబువలి, షేక్ నాగూర్ వలిని నియమించినట్లు ప్రకటించారు. అదేవిధంగా సిఎస్ పురం పట్టణ టిడిపి కమిటీ అధ్యక్షుడుగా బత్తుల వెంకటాద్రి, ఉపాధ్యక్షుడు మన్నేపల్లి మహేంద్ర, ప్రధానకార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోట మురళి, నాయుడు నారాయణ, యం.శ్రీరాములు కార్యదర్శులుగా బొబ్బూరి వెంకటేశ్వర్లు, ఉద్ది వెంకటరమణ, జి.బాబురావు, కోశాధికారిగా కోనంకి శ్రీరాములును నియ మించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ తెలిపారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముందుగా నూతనంగా నియమితులైన మైనారిటీ సెల్, పట్టణ కమిటీ ప్రతినిధులకు అభినందన శుభా కాంక్షలు తెలుపుతున్నట్లు టిడిపిని క్షేత్రస్థాయిలో మరింత అభివృద్ధి చేయడానికి సమన్వయంతో కృషిచేయాలని అదేవిధంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి గ్రామాల్లో ప్రజలకు వివరించాలని టిడిపి ఒకకుటుంబం అని ప్రతిఒక్కరికి గుర్తింపు ఇస్తుందని కలిసికట్టుగా సమిష్టిగా టిడిపి అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, పి.నరసయ్య (ఉపసర్పంచ్) సొసైటీ చైర్మన్ చెరుకుపల్లెవెంకటరెడ్డి, నాయకులు కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), ఏయంసి డైరెక్టర్ బి.వి.రమణ, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, బోయిన మాలకొండయ్య, కె.యేసురత్నం, సొసైటీ డైరెక్టర్ డి.నాగరాజు, షేక్ ఖాజావలి, రుసుం షాన్, పఠాన్ ఖాజా, అన్నెబోయిన తిరపతయ్య, నన్నసాని మహాలక్ష్మయ్య, కె.యేసు, లక్ష్మయ్య, పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీతో సామాన్యులకు సూపర్ ఊరట



## విలేకరుల సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: సూపర్ జీఎస్టీతో సామాన్యులకు సూపర్ ఊరట లభించిందని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో జీఎస్టీ భారాలు తగ్గి దేశ ప్రజలకు ఊరట కలిగిందన్నారు. వస్తువుల ధరలు తగ్గడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ ఆదా అయిందన్నారు. ప్రతి వస్తువుపై 5 నుండి 10 శాతం వరకు జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి దసరా, దీపావళి పండుగలు ఆనందంగా చేసుకునే అవకాశం లభించిందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటుందన్నారు. ప్రజల కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజాకేంద్రీకృతం అని దారపనేని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, కౌలూరి ఖాజా రహంతుల్లా, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కులాలపై రాజకీయం చేయడం మానుకోండి

## మీడియాతో జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెండు కుటంబాల మధ్య జరిగిన హత్యను కులాలకు ఆపాదించడం సరైన పద్ధతి కాదని, రాజకీయ లబ్ధి కోసమే కాపు సంఘం నేతలు కమ్మ కులంపై అసత్య విమర్శలు చేస్తున్నారని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ మండిపడ్డారు. ఆదివారం ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఒంగోలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతినిధులు మాట్లాడారు. 2.10.2025 తేదీన నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామం నందు జరిగిన లక్ష్మయ్య నాయుడు హత్యను ఖండించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళి కృష్ణ మాట్లాడుతూ జరిగిన హత్యను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు సమాజంలో సరి అయిన మంచి పరిస్థితులను చెడ గొడతాయి మా కమ్మ కులము సమాజంలో తోటి వారికి సహాయం సమాజానికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము కానీ హత్యలు అసాంఘిక చర్యలను ప్రేరేపించడం జరగదని స్పష్టం చేశారు. కమ్మవారి సేవా సంఘం అధికార ప్రతినిధులు రావుల పద్మజ మాట్లాడుతూ హత్యను ఖండిస్తూ కమ్మవారి సేవా సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు 70 శాతం కమ్మ కులం వారికి 30 శాతం మిగతా కులాల వారికి చేస్తున్నాము, ఇద్దరి స్నేహితుల మధ్య జరిగిన వ్యక్తిగత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యను కులాలకు ఆపాదించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మరో అధికార కోటపాటి కాశీరావు మాట్లాడుతూ హత్యలు ఖండిస్తూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని తగిన న్యాయం చేయాలని కోరుతూ గుంటూరులో కాపు నేత దాసరి రాము వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కన్వీనర్ కాట్రగడ్డ రఘు మాట్లాడుతూ జరిగిన ఘోరాన్ని హత్యను ఖండించారు. దాసరి రాము మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిం చారు. కమ్మ కులాన్ని కించపరిచేలా మాట్లాడడం మానుకోవాలని, తప్పులు తప్పుగా చూడాలి గానీ అది కులానికి ఆపాదించి సమాజంలో వేరే విధంగా ప్రతిబింబించేలా మాట్లాడడం మంచిది కాదని మరలా ప్రవర్తించవద్దని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా, మా సంఘం తరపున తగు న్యాయం సహాయం చేసేందుకు ముందుకు వస్తామని ప్రతినిధులు తెలియజేశారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

## ఏపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్‌బాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందన హర్షణీయమని, డిఏ విడుదల అంగీకారంపై ఉద్యోగులు ఆనందంగా ఉన్నారని ఏపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శరత్‌బాబు, కృష్ణారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె. శివకుమార్, జిల్లా సహాధ్యక్షులు యం. వేంకటేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, పి. రామాంజనేయులు, కె.చిరంజీవిరావు, బి.కృష్ణ కిషోర్ కార్య నిర్వాహక కార్యదర్శి వి. ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శి షేక్ మోమిన్, బి. విజయ్ కుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్. మగ్దుం షరీఫ్, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి. మాధవి, జిల్లా మహిళా విభాగం చైర్మెన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# పాకల బీచ్‌కు బస్సు ప్రారంభం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత ప్రజల సౌకర్యార్థం పాకల సముద్ర తీరానికి కనిగిరి డిపో వారు ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను ఆదివారం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికులు, కుటుంబ సభ్యులు, యాత్రికులందరికీ సముద్రతీర విహారం ఇప్పుడు మరింత సులభం అయిందన్నారు. పర్యాటకులంతా పర్యావరణ హితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని కోరారు. కనిగిరి ప్రజల కోరిక మేరకు ఈ సర్వీస్ ప్రారంభించామని డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. ప్రజల సౌకర్యమే ఆర్‌టిసి ప్రాధాన్యమని ఈ బస్సు ప్రతి ఆదివారం ఉదయం, మధ్యాహ్నం కనిగిరి నుండి బయలుదేరి, పాకల సముద్ర తీరానికి ప్రయాణికులను తీసుకువెళుతుందని అన్నారు. పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జాంషీర్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, రోషన్ సంధాని, షరీఫ్, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు డిఏ ప్రకటనపై హర్షం

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగులకు డిఏ ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశంజిల్లా అధ్యక్షుడు చిన్నప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ 3.64 శాతం ప్రకటించినందుకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా తరపున మన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు ఇవే కాకుండా ముందు ముందు అనేక సమస్యలు పరిష్కరించడానికి సానుకూలం వ్యక్తం చేయడం ఉద్యోగులకు శుభ పరిణామం అని తెలియచేశారు. కృత్ణతలు తెలిపిన వారిలో జిల్లా కార్యదర్శి పి. వరకుమార్, ఒంగోలు టౌన్ అధ్యక్షుడు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షుడు సురేష్, మహిళా వింగ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ కాట్రగడ్డ రజిత మానస, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మసూద్ అలీ, ట్రెజరర్ రంగారెడ్డి, తదితర సంఘం నాయకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు జాలిరెడ్డి ఆర్థిక సహాయం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కరేడు, అలగాయ పాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఏకుల రవీంద్ర కుటుంబ సభ్యులను,ఆటో ప్రమాదంలో గాయపడిన ఏకుల సీనయ్యను వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలి రెడ్డి ఆదివారం ఆయా కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తెడ్డు శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రారెడ్డి, ద్వారం రమణారెడ్డి, వాయల మోహన్ రావు, కటారి తిరుపతి, సూరిన కోటిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కోమట్ల శేషారెడ్డి,తెడ్డు చంద్రశేఖర్ రెడ్డి, వాయలబాబు, చిన్న, కటారి శ్రీకాంత్,నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి, శరభారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# నేడు మండలంలోమంత్రి గొట్టిపాటి పర్యటన

సంతమాగులూరు మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం మండలంలోని పుట్ట వారి పాలెం అద్ద రోడ్డు నందు గల మంత్రి గొట్టిపాటి అతిథి గృహంలో ఉదయం 10 గంటలకు ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు